


సూర్య
www.suryaa.com

ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

గురువారం /15 మే / 2025 /పేజీలు 03

### భూభారతి ద్వారా భూసమస్యల

# పరిష్కారానికి చర్యలు

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి (భీమారం),సూర్య మేజర్ న్యూస్ :**

భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టం ద్వారా కృషి చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా జిల్లాలో పైలెట్ మండలంగా ఎంపిక అయిన భీమారం మండలానికి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విచ్చేయుచున్న సందర్భంగా పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండలం పోతన్నపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయనున్న కార్యక్రమాల సందర్భంగా మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్రావు, తహశిల్దార్ సదానందంలతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా భీమారం మండలాన్ని పైలెట్ మండలంగా ఎంపిక చేసి భూసమస్యల సంబంధిత దరఖాస్తులను స్వీకరించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్ర మంత్రి జిల్లాకు వస్తున్న సందర్భంగా త్రాగునీరు, నీడ, ఇతర పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### సర్కారు భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్,మే14,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఇటీవల జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో సర్కారు భూములు ఆక్రమణకు గురవుతున్న విషయాలు గుర్తించామని, వాటిని రెవెన్యూ అధికారులు వెంటనే స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ అధికారులకు సర్కారు భూములపై ఎటువంటి ఆక్రమణను అయినా కఠినంగా అణచివేయాలని సూచించడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. ఇప్పటికే పలు మండలాల్లో రెవెన్యూ శాఖ సర్వేలు చేపట్టి, చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని, ఇకపై అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.

### వైద్యుల సలహా మేరకే

# మందులను, టాబ్లెట్లను వాడాలి

### - మూఢనమ్మకాలను, నాటు వైద్యాన్ని నమ్మ వద్దని సూచన- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, మే 14, సూర్య మేజర్ న్యూస్ :**

మారుమూల ఆదివాసి గ్రామాలలోని ప్రజలకు వైద్య సేవలను అందించాలని సద్దుదేశంతో జిల్లా పోలీసు యంత్రాంగం తరపున




బుధవారం బోథ్ మండలం పట్నాపూర్ గ్రామంలో జిల్లా వైద్యశాఖ,నిర్మల్ స్వప్న సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రారంభించారు. ( మిగితా...2లో )

### రెవెన్యూ సదస్సులో వచ్చిన

# దరఖాస్తులను విచారించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి దరఖాస్తుదారులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని పెంచికల్పేట మండలం బొంబాయిగూడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సును కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంలో నూతన ఆర్ఓఆర్ లో పొందుపరిచిన అంశాలపై అధికారులు, రైతులు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పెంచికల్ పేట మండలాన్ని పైలెట్ మండలంగా ఎంపిక



చేసుకొని గత 12 రోజుల నుండి మండలంలోని వివిధ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని, ఈ సదస్సులలో రైతులు తమ సమస్యలను నిర్ణీత నమూనా ఫారంలో నింపి అందజేస్తున్నారని తెలిపారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలన జరిపి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణతో రైతులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను భూభారతి చట్టంలోని అంశాలకు లోబడి దరఖాస్తులను పరిష్కరించాలని, ఎలాంటి ఆరోపణలకు తాగు లేకుండా పని చేయాలని తెలిపారు. అనంతరం ఎల్కపల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో పాల్గొని రైతుల సమస్యలను తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను డెస్క్ వర్క్ ద్వారా రెవెన్యూ రికార్డులతో దరఖాస్తులు గల వివరాలను సరిచూసి క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని తెలిపారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని, సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తును రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు వెంకటేశ్వర్ రావు, కవిత, రెవెన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### అటవీ ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు

# త్వరితగతిన చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి,మే14,సూర్య మేజర్ న్యూస్ :**

అటవీ ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఆర్ఎఫ్ఆర్ (రైట్ఫుల్ ఫారెస్ట్ రూల్స్) అమలుపై బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ, విద్యుత్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయముతో పనిచేయాలని ఆదేశించారు.

మారుమూల అటవీ, గిరిజన ప్రాంతాలలో రహదారులు, బ్రిడ్జిలు, విద్యుత్ తదితర అభివృద్ధి పనులు చేపట్టేందుకు సంబంధిత అధికారులుఅటవీశాఖకు సరైన విధంగా ప్రపోజల్స్ సిద్ధం చేసి పంపించాలని



సూచించారు. అభివృద్ధి పనులు చేపట్టాల్సిన ప్రతి శాఖ తమ ప్రపోజల్స్ను అటవీశాఖతో సమన్వయం చేసుకుని ముందుగా ఆమోదం పొందాలన్నారు. చేపట్టనున్న అభివృద్ధి ప్రాజెక్టులను త్వరితగతిన అమలు చేసేందుకు కార్యాచరణ రూపొందించుకోవాలని ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అటవీశాఖ అవసరమైన మార్గదర్శకాలను సంబంధిత శాఖలకు త్వరితగతిన పంపించాలని కలెక్టర్ సూచించారు.

### రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల సిబిల్ పరిశీలన

# త్వరగా పూర్తి చేయాలి

### - షెడ్యూల్డ్ కులముల సహకార సంస్థ ఈ.డి. చాతరాజుల దుర్గాప్రసాద్



**మంచిర్యాల,మే14,సూర్య మేజర్ న్యూస్ :**

అర్హులైన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో అందిన దరఖాస్తుల సంబంధిత అభ్యర్థుల సిబిల్ స్కోర్ పరిశీలన ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని షెడ్యూల్డ్ కులముల సహకార సంస్థ ఈ.డి. చాతరాజుల దుర్గాప్రసాద్ అన్నారు. ( మిగితా...2లో )

## వైద్యుల సలహా మేరకే మందులను, టాబ్లెట్లను వాడాలి

### - మూఢనమ్మకాలను, నాటు వైద్యాన్ని నమ్మ వద్దని సూచన- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**మొదటి పేజీ తరువాయి...**

ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్, యూరాలజీ, గైనకాలజీ, న్యూరాలజీ, పీడియాట్రిషన్, ఆర్థోపెడిక్ లలో నిష్ణాతులైన వైద్య బృందం చే చికిత్స నిర్మల్ స్వప్న మల్టీస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో వైద్య చికిత్సలను అందజేశారు. ఈ వైద్య శిబిరంలో దాదాపు 250 మంది ఆదివాసి ప్రజలు వైద్య శిబిరం లో పాల్గొని వైద్య చికిత్సలను పొందరు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆదివాసీలు వైద్యులను సంప్రదించిన తర్వాతనే మందులను, టాబ్లెట్లను, గోలీలను వాడాలని సూచించారు.



అనవసరంగా జ్వరం టాబ్లెట్లు, నొప్పి టాబ్లెట్లను వాడటం వల్ల కిడ్నీ సమస్యలు, నరాలకు సంబంధించిన సమస్యలు సంభవిస్తాయని తెలిపారు. అనవసరంగా చిన్న సమస్యలకే మందులను వాడి లేని సమస్యలను కొనితెచ్చుకోకూడదు అన్నారు. ఎలాంటి వైద్య సహకారం వచ్చిన ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులను సంప్రదించాలని బాబాలను, మూఢనమ్మకాలను, చెట్ల మందులను వాడడం శ్రేయస్కరం కాదని సూచించారు. గంజాయి కి దూరంగా ఉండాలని, గంజాయిని పండించడం వాడటం వ్యాపారం చేయడం వల్ల సమాజం నష్టపోతుందని దానికి బానిస ఆయన కుటుంబాలు రోడ్డున పడతాయని పేర్కొన్నారు. యువత రోడ్డు ప్రమాదాలు జరగకుండా వయస్సు వచ్చిన తర్వాతనే లైసెన్స్ తీసుకొని వాహనాలను నడపాలని మైనర్ డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు కారణమై ప్రాణనష్టం సంభవిస్తుందని తెలిపారు. వాహనం నడిపే సమయంలో రోడ్డు నియమాలను సక్రమంగా పాటిస్తూ హెల్మెట్ ధరించాలని సూచించారు. యువత సైబర్ క్రైమ్ బారిన పడకుండా ఉండాలని, ప్రస్తుత సైబర్ నేరగాళ్లు వినియోగిస్తున్న నూతన పద్ధతులపై ప్రజలకు యువతకు వివరించారు. సైబర్ క్రైమ్ ప్రస్తుతం ఆన్లైన్ నందు జరుగుతున్న మోసాలు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, స్టాక్ మార్కెట్ ఫ్రెండ్ జరుగుతున్నందున ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. డయల్ 100 ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ హండ్రెడ్ సంప్రదించాలని జిల్లా పోలీసు యంత్రాంగం నిమిషాల వ్యవధిలో సంఘటన స్థలాలకు చేరుకొని సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తుందని తెలిపారు. త్వరలోనే జిల్లా పోలీసు యంత్రాంగం తరపున జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, బూత్ సీఐ ఏ వెంకటేశ్వర్ రావు, ఎస్సై ఎల్ ప్రవీణ్, అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ రవీంద్ర ప్రసాద్, ఏ జి పి పంతం శంకర్, డాక్టర్లు శశికాంత్, స్వప్న, మల్లేష్, సచిన్ బాబు, ధ్రువన్ కుమార్, రాహుల్, దినేష్, బోథ్ పీహెచ్సీ వైద్య సిబ్బంది, బోథ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల సిబిల్ పరిశీలన

## త్వరగా పూర్తి చేయాలి

### - షెడ్యూల్డ్ కులముల సహకార సంస్థ ఈ.డి. చాతరాజుల దుర్గాప్రసాద్

**మొదటి పేజీ తరువాయి...**

బుధవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, హాజీపూర్ మండలానికి సంబంధించిన బ్యాంక్ మేనేజర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖల అధికారులకు ఏర్పాటు చేసిన సంయుక్త మండల బ్యాంకర్ల సమావేశానికి లీడ్ డిస్ట్రిక్ట్



మేనేజర్ తిరుపతితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ.డి. మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సంబంధిత సిబిల్ స్కోర్ పరిశీలన ప్రక్రియ 2 రోజులలో పూర్తి చేసి సంబంధిత మండలాలు, మున్సిపాలిటీలకు వివరాలు అందించాలని తెలిపారు. జిల్లాలో 40 వేల 270 దరఖాస్తులను సిబిల్ పరిశీలన కొరకు పంపించడం జరిగిందని, సిబిల్ స్కోర్ నిర్ధారణ అనంతరం తదుపరి కార్యచరణ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ దరఖాస్తులను ఈ నెల 17వ తేదీ లోగా పరిశీలించి సంబంధిత మండల, మున్సిపల్ అధికారులకు అందించాలని తెలిపారు. మండలంలో ఏర్పాటు చేసిన కమిటీలు అభ్యర్థులను పారదర్శకంగా ఎంపిక చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

**నిర్మల్,మే14,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని ప్రభుత్వ మైనారిటీ వసతి గృహ విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్లో మైనారిటీ విద్యాసంస్థలలో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లను అధికారులతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2025%-%26 విద్యా సంవత్సరానికి గాను మైనారిటీ వసతి గృహాల్లో 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. 6, 7, 8వ తరగతుల్లో పరిమిత సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మైనారిటీ వసతి గృహాల్లో అవసరమైన వసతులు, నాణ్యమైన బోధన, రుచికరమైన ఆహారం లభించనున్నాయని, విద్యా సంవత్సరానికి అవసరమయ్యే పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మోహన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.




### ఆదివాసీల సమస్యలను పరిష్కరించాలి

**జన్నారం, మే 14, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం మండల పరిషత్ కార్యాలయాన్ని బుధవారం ఉట్నూర్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పిఓ కుష్బూ గుప్తాకు ఎంపీడీవో ఉమర్ షరీఫ్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఎస్టీ కార్పొరేషన్ రుణాల కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చాయని పిఓ కుష్బూ గుప్తా ఎంపీడీవోను అడిగి తెలుసుకున్నారు. ఆన్లైన్లో 529, మాన్యు వెల్లో 470 దరఖాస్తులు వచ్చాయని అదేవిధంగా రాజీవ్ యువ వికాసం పథకం పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఆమె వెంట మంచిర్యాల డిఆర్డిఓ జనార్ధన్ సైతం ఉన్నారు.



### రాజీవ్ యువ వికాసం ద్వారా

## నిరుద్యోగ యువతకు ఉపాధి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**కెరెమెరి, మే 14, సూర్య మేజర్ న్యూస్ :**

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని జిల్లాలు సమర్ధవంతంగా



అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లాలోని కెరమెరి మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన రాజీ యువ వికాసం పథకం లో అందిన దరఖాస్తులను పరిశీలించి నివేదికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అర్హత గల ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ప్రక్రియను పరిశీలించి నిర్ణీత గడువులోగా నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. మండలంలో అర్హత గల లబ్ధిదారుల జాబితా పారదర్శకంగా రూపొందించాలని తెలిపారు. మండలంలోని శివగూడ గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులలో భాగంగా మంచినీటి బావి మరమ్మత్తులు, చెక్ డ్యామ్ నిర్మాణం, మిషన్ భగీరథ నీటి సరఫరా పనులను పరిశీలించారు. అనంతరం గ్రామీణ నీటి సరఫరా ఈ. ఈ., మండల ప్రత్యేక అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎ.ఈ.ఈ., ఉపాధి హామీ పథకం ఎ.పి.ఓ. లతో నిర్వహించారు. మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ ద్వారా ప్రతి ఇంటికి నీటి సరఫరా చేయాలని, ప్రత్యామ్నాయ మార్గాలలో చేతిపంపుల మరమ్మతులు, అవసరమైన చోట నీటి రవాణా, భూగర్భ జలాల అభివృద్ధి, సామాజిక ఇంకుడు గుంతల నిర్మాణం సంబంధిత చేపట్టాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి త్రాగునీటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## అదమరిస్తే అంతే నడిరోడ్డుపై ఇంకుడు గుంతను పోలిన గుంతలు తస్మాత్ జాగ్రత్త

**లోకేశ్వరం మే 14, సూర్య మేజర్ న్యూస్.**

లోకేశ్వరం మండలంలోని పంచగుడి గ్రామంలో నడి రోడ్డుపై పంచగుడి నుండి నందిపేట్ వెళ్లే రోడ్డుపై ప్రయాణికులకు ఇక్కట్లు నిర్మల్ నిజామాబాద్ జిల్లాలను కలుపుతూ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బ్రిడ్జి నిర్మాణం సంపూర్ణంగా విజయవంతంగా పూర్తి అయింది. కానీ



పంచగుడి గ్రామ మధ్యలోనే రోడ్డు నిర్మాణం ఆగిపోయింది, దీనితో భారీ వాహనాలు వెళ్లడం వలన గుంతలు ఏర్పడడం జరిగింది. చీకట్లో వెళ్లే ప్రయాణికులకు ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొంది దుమ్ము ధూళి రావడం పిల్లలు కూడా రోడ్డు దాటాలంటే భయాందోళనకు గురి అవుతున్నారు పిల్లలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులు తెలియజేసారు. అధికారులు నాయకులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేయించాలని కోరారు.

## వారం రోజుల నిరీక్షణ తర్వాత దుబాయ్ నుండి స్వగ్రామానికి దేవన్న మృతదేహం

**సారంగాపూర్,ఏప్రిల్ 15,సూర్య మేజర్ న్యూస్**

గత బుధవారం రోజు గుండెపోటుతో గల్ఫ్ దేశం దుబాయ్ లో మృతి చెందిన కుర్మే దేవన్న అలియాస్ జడ్ల దేవన్న మృతదేహం వారం తర్వాత స్వగ్రామమైన మండలంలోని మలక్ చించోలి కి అంబులెన్సు లో తీసుకువచ్చారు. వారం రోజులు తర్వాత కన్న కొడుకు మృతదేహం రావడంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. గత 30 సంవత్సరాలుగా ఉపాధి కోసం దుబాయ్ లోనే పనిచేస్తున్న తమ కుమారుడు విగాత జీవిగా ఇంటికి రావడంతో తల్లిదండ్రులు హతశయులయ్యారు. ఉపాధి కోసం వెళ్లి కానరాని లోకాలకు కుమారుడు వెళ్లిపోవడంతో దేవన్న తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులు గుండెలదిరేలా రోదిస్తున్నారు. దేవన్న అంత్యక్రియలను బుధవారం రోజు సాయంత్రం నిర్వహించారు. మృతదేహాన్ని ఇండియాకు రప్పించేందుకు ఎన్నారై కమిటీ అడ్వైజరీ మెంబర్ పరికి పండ్ల స్వదేశ్ మరియు అధికారులు సహకరించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

### ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థను

# మరింత బలోపేతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి,మే14,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, వార్షిక ఫలితాలలో జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉంచాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ఇంటర్మీడియట్ విద్యపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ విద్యను మరింత బలోపేతం చేసే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఎస్.ఎస్.సి. ఉత్తీర్ణులైన తరువాత విద్యార్థులకు సరైన మార్గదర్శకం చేయాలని, విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా ఇంటర్మీడియట్, ఐ.టి.ఐ. ఇతర రంగాలలో రాణించే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. జూనియర్ కళాశాలలతో పాటు ఐ.టి.ఐ.లో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని, కళాశాలలలో విద్యార్థుల హాజరు శాతం పెంపొందించాలని తెలిపారు. జిల్లాలోని కోటపల్లి, జైపూర్, దండేపల్లి తాండూర్ మండలాలలో నూతన వసతి గృహాలు మంజూరు అయ్యాయని, జిల్లాలో విద్యార్థులు కళాశాలల్లో చేర్పించేందుకు సంబంధిత అధికారులు, అధ్యాపకుల బృందం సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు కళాశాలల సమయాలకు అనుగుణంగా బస్సులు నడిపించాలని తెలిపారు. జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాలు-2025లో 11 వేల 767 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 62.43 శాతంతో 7 వేల 347 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, గత ఫలితాలతో పోల్చితే ఉత్తీర్ణత శాతం మెరుగుపడిందని, వచ్చే సప్లమెంటరీ పరీక్షలకు మరింత 'ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 2 వేల 22 మంది, ద్వితీయ సంవత్సరంలో వేయి 980 మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారని, 2025-26 సం.లో అదనంగా 30 శాతం విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని తెలిపారు. ఇందులో భాగంగా జూనియర్ లెక్చరర్లతో బృందాలు ఏర్పాటు చేసి వారి పరిధిలోని పాఠశాలలలో 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు అవగాహన కల్పించి కళాశాలలో చేర్పించాలని తెలిపారు. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం అన్ని జూనియర్ కళాశాలలు 2025-26 సంవత్సరంలో మున్సిపల్ కార్పొరేషన్/ మున్సిపాలిటీ / గ్రామపంచాయతీ అదే జారీ చేయబడిన ఫైర్ సేఫ్టీ, సానిటరీ సర్టిఫికెట్, స్ట్రక్చరల్ సేఫ్టీ-సౌండ్నెస్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని తెలిపారు, జిల్లాలోని మంచిర్యాల, మందమర్రి, కాసిపేట, చెన్నూర్, బెల్లంపల్లి (బాలుర, బాలికల), జైపూర్, జన్నారం, దండేపల్లి, లక్సెట్టిపేట లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1 లక్షా 77 వేల రూపాయల వ్యయంతో 95 అగ్ని నిరోధక వ్యవస్థలను ఏర్పాటు..



చేయడం జరిగిందని తెలిపారు వసతి గృహాల ఏర్పాటుకు సంబంధిత అధికారులు ప్రతిపాదనలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## భూభారతి సదస్సులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**పెంచికల్పేట్,మే 14,సూర్య మేజర్ న్యూస్:** పెంచికల్పేట్ మండలం లోని బుధవారం రోజున జిల్లా లోని భూభారతి పైలెట్ ప్రాజెక్ట్ మండలం ను ఎన్నుకొంది వలన ఇక్కడ



జరిగే భూభారతి సదస్సులను జిల్లా కలెక్టర్ వెంకటేష్ దాత్రే పరిశీలించి ఎప్పటికి అప్పుడు అధికారులను ప్రొతిస్తున్నారు, ఈ రోజు బొంబాయి గ్రామం లోని భూభారతి సదస్సు సందర్శించి ప్రజలనుండి వస్తున్నా స్పందన గురించి వీటి పైన ధరకాస్తూ నమోదు చేసుకుంటున్నారో అధికారులను అడిగి తెలుసుకున్నారు వెరీ వెంట సబ్ కలెక్టర్ శ్రద్దా శుక్ల, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, అధికారులు సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు

**నస్పూర్, మే 14, సూర్య మేజర్ న్యూస్:** నస్పూర్ లోని కస్తూర్బా బాలికల పాఠశాల లో జరుగుతున్న సమ్మర్ క్యాంప్ లో భాగంగా, బుధవారం విద్యార్థులకు, షీ టీం సభ్యులు అవగాహనా కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్ ఐ ఉషారాణి మాట్లాడుతూ, ఆకతాయిల ఆట కట్టించి, మహిళలకు రక్షణ కల్పించేది షి టీం కర్తవ్యం అని, మహిళలు ఏదైనా సమస్య వస్తే వెంటనే పోలీసులకు, ఫిర్యాదు చేయాలని, అలాగే సైబర్ నేరాల గురించి కూడా తెలియజేశారు. ఏదైనా ఫిర్యాదు అందిన వెంటన్తే తక్షణమే షీ టీం పోలీసులు స్పందించి, సంబంధిత విభాగాలకు సమాచారం అందజేయడం ద్వారా, ఫిర్యాదు చేసిన మహిళకు, షీ టీం బృందాలు సహాయం చేస్తాయని అన్నార్రు. మహిళలు ఫిర్యాదు చేయాలనుకుంటే 6303923700 ఈ నెంబర్ కి సంప్రదించాలని అన్నారు. అలాగే అత్యవసర సమయంలో డయల్ 100 కి ఫిర్యాదు చేయాలన్నారు, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, అన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు శ్రవణ్, జ్యోతి, భరోసా సెంటర్ సభ్యులు,పాఠశాల సోషల్ ఆఫీసర్ మౌనిక, ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### - అంబేద్కర్ సంఘం నాయకులు.

**వాంకిడి మే 14,సూర్య మేజర్ న్యూస్** నిర్మల్ జిల్లా ముథోల్ నియోజక వర్గంలోని రాళ్ల బోరిగాం గ్రామ దళితులపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహారలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. సోమవారం వైశాఖ బుద్ధ పౌర్ణిమను పురస్కరించుకుని గ్రామ దళితులందరు కలిసి బుద్ధుని విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుని వేడుకలు జరుపుకోగా ఇది జీర్ణించుకోలేని అగ్రవర్ణాల వారు కుల దుర అహంకారంతో దళితులపై దాడి చేయడడం హేయమైన చర్యగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.



వారిని వెంటనే అరెస్ట్ చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిలో బుద్ధుడి విగ్రహాన్ని ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేస్తే అగ్ర వర్ణాల వారికి జరిగిన నష్టం ఏంటని ప్రశ్నించారు. ఒక వేళ బుద్ధుడి విగ్రహం తొలగిస్తే ఆ స్థలంలో ఇంకా వేరే విగ్రహాలు ఉండకుండా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్ మహేల్కర్ దుర్గ సందీప్, వినేష్, శంరావు, రాహు, ప్రతాప్, సురేందర్, బల్వంత్, రోషన్, పోచాలు, మనోజ్, చింటు, స్వాగత్, సంజు, మోను, మారుతి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## తేనెటీగల పెంపకం పై ఉచిత శిక్షణ

**రెబ్బెన, మే 14, సూర్య మేజర్ న్యూస్:** సింగరేణి ఆధ్వర్యంలో యువతీ, యువకులకు తేనెటీగల పెంపకం పై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు అధికార ప్రతినిధి రెడ్డిమల్ల తిరుపతి బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాల వారు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు సింగరేణి సంస్థ ఉచిత శిక్షణ ఇవ్వనుందన్నారు. బెల్లంపల్లి ఏరియా లోని సింగరేణి ప్రభావిత ప్రాంతాలు, భూనిర్వాసితులు, సింగరేణి సేవా సమితి సభ్యులు, స్వశక్తి సంఘాల మహిళలు నిరుద్యోగ యువతీ, యువకులు శిక్షణ పొందేందుకు అర్హులని అన్నారు. తేనెటీగల పెంపకం పట్ల శిక్షణ తీసుకునేందుకు ఆసక్తి ఉన్న వారు ఈ నెల 30 వ తేదీ(30.05.2025) సాయంత్రం 5 గంటల లోపు గోలేటి లోని జనరల్ మేనేజర్ కార్యాలయం పర్సనల్ డిపార్ట్మెంట్ లో లిఖిత పూర్వక దరఖాస్తులను అందించాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు సెల్ నం 9951214116 ను సంప్రదించాలని తెలిపారు.

## మహిళల ధర్నా, రాస్తా రోకో

**కాగ జ్ నగర్, మే 14,సూర్య మేజర్ న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రం లోని మెయిన్ రోడ్డు పై బుధవారం ఆందోళన చేపట్టిన ఐకెపి మహిళలు తమకు కేటాయించిన ఐకెపి భవనంలో గ్రంథాలయం ఏర్పాటు చేసే యోచనను విరమించుకోవాలని వారు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా ట్రాఫిక్ జామ్ అయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

## ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కోనేరు కోనప్ప

**కౌటాల.14 మే సూర్య మేజర్ న్యూస్** చత్రపతి శివాజీ మహారాజ్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి - కొనేరు కొనప్ప .కౌటల మండలంలోని విర్దండి గ్రామంలో మరాఠా సామ్రాజ్య యోధుడు భరతమాత ముద్దు బిడ్డ ధైర్యానికీ, దేశభక్తికి, దైవభక్తికి, ధీరత్వానికి మారుపేరైనటువంటి ఛత్రపతి మహరాజ్ విగ్రహ ప్రతిష్టపాన కార్యక్రమం పాల్గొని అరె సంఘం నాయకులతో కలిసి బుధవారం ఆవిష్కరించిన సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన కోనేరు కోనప్ప కి గ్రామస్తులు అరె సంఘం నాయకులు ఘనస్వాగతం పలికారు,ఈసందర్భంగా కోనేరు కోనప్ప మాట్లాడుతూ-: ఛత్రపతి శివాజీ మహారాజ్ ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని పట్టుదలతో పోరాడి ఎన్నో విజయాలను సాధించిన ఘనత ఛత్రపతి శివాజీదని , యువత శివాజీ అడుగుజాడల్లో నడిచి విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, అభిమానులు పాల్గొన్నారు

## 22 వ వార్డు సమస్యల పై మందమర్రి ఏరియా జిఎం కి బిఆర్ఎస్ పార్టీ వినతి పత్రం అందజేత

**రామకృష్ణాపూర్, మే 12, సూర్య మేజర్ న్యూస్.** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణా పూర్ పట్టణం 22 వ వార్డు లో మిషన్ భగీరథ నీళ్ల కోసం రోడ్లను తవ్వడం వలన రోడ్లు గుంతలు పడి వాహన దారుల రాకపోకలకు ఇబ్బంది గా మారి దాని వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాగే వార్డు లోని వీధి దీపాలు సరిగా వెలగకపోవడం తో రాత్రి సమయంలో ఇబ్బందులకు గురి అవుతుండటం తో స్థానిక మందమర్రి జిఎం జి దేవేందర్ కి వినతి పత్రాన్ని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు తగరం కరుణాకర్, దబ్బేటి సంతోష్ లు ఇవ్వడం జరిగింది దీనికి మందమర్రి జిఎం సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కొమ్ము శ్రీధర్, కోరుకంటి సంపత్, కొడాటి సందీప్ లు పాల్గొన్నారు.

